**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.02.11.2018.**

# <u>చీటీల మోసం చేసిన కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.213/2012 సెక్షన్ 406, 420 ఐ.పి.సి అండ్ 3 మరియు 4 ప్రైజ్ చిట్‌ఫండ్స్ అండ్ మనీ సర్కిలేషన్స్ స్కీమ్ (బేనింగ్) యాక్ట్ 1978** కేసులో నిందితుడైన విజయవాడ, గవర్నర్‌పేట, గోపువాని వీధికి చెందిన దబ్బూరి సురేష్(38)పై ది.02.11.2018న 3వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితునకు సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో వెన్న నాగేంద్రకుమార్ మరియు మరికొందరు కలసి పై నిందితుడు అయిన దబ్బూరి సురేష్ మరియు తన తండ్రి అయిన సత్యన్నారాయణలు ప్రైవేట్ చీటీలను నిర్వహిస్తుండగా వారి దగ్గర చీటిలను కట్టడం జరిగింది. కట్టిన నగదును పై నిందితుడు చీటీల కాలపరిమితి ముగిసినప్పటికి వారి నగదును వారికి చెల్లించకుండ చీటీ దారులను మోసం చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో బాదితుడు అయిన వెన్న నాగేంద్రకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గన్నవరం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ జి.కాళీచరణ్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, గవర్నర్‌పేట, గోపువాని వీధికి చెందిన దబ్బూరి సురేష్(38)ను, ది.06.09.2012న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, గవర్నర్‌పేట, గోపువాని వీధికి చెందిన దబ్బూరి సురేష్(38)పై నేరం రుజువు కావడంతో 3వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీ వెంకటేశ్వర్లు గారు ది.02.11.18న నిందితునకు సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి విజయలక్ష్మి గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో 11 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---